కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శుక్రవారం 29, డిసెంబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## మాది దొరల సర్కార్ కాదు..
# ప్రజా ప్రభుత్వం

- మాది దొరల సర్కార్ కాదు, ప్రజల ప్రభుత్వం భట్టి
- తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపిస్తాం
- రాష్ట్ర సంపదను ప్రజలకు అంకితం చేస్తాం..
- మాది బెదిరించే ప్రభుత్వం కాదు అందరికీ ఆరు గ్యారంటీలు ఇస్తాం
- బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గం
- బిఆర్ఎస్ కలలు నిజం కానివ్వం..
- 6 గ్యారంటీలు అమలు చేసి తీరుతాం
- అబ్దుల్లాపూర్ మెట్ గ్రామపంచాయతీ వద్ద ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:**
మాది దొరల ప్రభుత్వం కాదని, ప్రజల చేత ప్రజల కోసం వచ్చిన ప్రజల ప్రభుత్వమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ రాష్ట్ర సంపదను ప్రజలకు అంకితం చేసి తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించడమే కాంగ్రెస్ ప్రజాపాలన ఉద్దేశ్యమని చెప్పారు. మిగతా 2లో..

## నేడు 121 ప్రదేశాలలో
# ప్రజాపాలన

- జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్



**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్:**
ప్రజాపాలన రెండవ రోజు (29-12-2023) శుక్రవారం జిల్లాలో 21 మండలాలు, నాలుగు మున్సిపాలిటీల పరిధిలోని 121 ప్రదేశాలలో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం మండల/గ్రామ/మున్సిపాలిటీలలో గ్రామ సభల నిర్వహణ జరుగుతుందన్నారు. ఉదయం షెడ్యూల్ లో 8 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు బోనకల్ మండలంలో సీతానగరం, గార్లపాడు, చింతకాని మండలం రైల్వేకాలనీ, నర్సింహాపురం, ఏన్కూరు మండలం జన్నారం ఎస్టీ కాలనీ, కల్లూరు మండలం మిగతా 2లో..

## ప్రతిష్టాత్మకంగా అరు గ్యారంటీల
# దరఖాస్తులు

- జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్

**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్:**
ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మిగతా 3లో..

# పేదల పెన్నిధి యుగంధర్ అన్న



- విషసర్పాలు, దోమలతో బాధపడుతున్న ప్రజలు
- అడవిని తలపించే విధంగా ఉన్న ప్రాంతాన్ని శుభ్రం చేయించిన యుగంధర్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి:**
ఖమ్మం పట్టణంలోని 30 డివిజన్ పంపింగ్ వెల్ రోడ్డు గొల్లపాడు ఛానల్ ప్రాంతంలో పేద ప్రజలు అధికంగా నివసించే జనావాసాల నడుమ అడవిని తడిపించే విధంగా అనేక రకాల చెట్లు మొలవడం తో ఆ ప్రాంతంలో నివసించే ప్రజలకు ఎన్నో రకాల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా పచ్చగా ఏపుగా పెరిగిన చెట్లలో నుండి విష సర్పాలు పురుగులు రావడం స్థానికులు భయఆందోళనలకు గురవుతున్నారు. వాటితోపాటు చెత్త పేర్కొపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి అనేక రకాల వ్యాధులకు గురవుతున్నారని స్థానిక మిగతా 2లో..





- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్
- ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలుం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి:**
భారతీయుల కోసం 'భారతీయుల వాయిస్'గా పనిచేయగల రాజకీయ వేదికను ఏర్పాటు చేయడం, తద్వారా భారతీయుల మనోవేదనలు మిగతా 2లో..

# భారతీయుల గొంతుక కాంగ్రెస్

## మాది దొరల సర్కార్ కాదు..

# ప్రజా ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి..)

ఓ వర్గానికి, ఒక వ్యక్తికి సంబంధించిన ప్రభుత్వం తమది కాదని, రాష్ట్రాన్ని, సంపదను ప్రజలకు అంకితం చేసే ప్రజా ప్రభుత్వమని స్పష్టం చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ గ్రామ పంచాయతీ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన అభయ హస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలం పాటు పరిపాలన చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ఉన్న ఇందిరమ్మ ఇండ్లను కూడా ఇవ్వకుండా పేదలను మోసం చేసిన దుర్మార్గమైన పాలన బిఆర్ఎస్ చేసిందని మండిపడ్డారు. పదేళ్లలో రాష్ట్ర ప్రజలు నీళ్లు, నిధులు, నియామకాలు పొందలేదని అన్నారు. కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దగ్గరకు వెళ్లి ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి చేస్తున్న కార్యక్రమమే ప్రజాపాలన అని వివరించారు. “ఒక వర్గానికి, ఒక వ్యక్తికి సంబంధించిన ప్రభుత్వం కాదు మాది. మా పార్టీలోకి వస్తేనే ఇల్లు ఇస్తామని బెదిరించే ప్రభుత్వం కాదు మాది. తెలంగాణ బిడ్డలై ఉన్న ప్రతి ఒక్కరు 6 గ్యారెంటీలు పొందడానికి దరఖాస్తు చేసుకోవచ్చు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి రాజకీయ పక్షపాతం తాము వహించం. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీలు కచ్చితంగా అందిస్తామని” భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు కావద్దని కోరుకుంటున్న బిఆర్ఎస్ కలలను నిజం కానివ్వమని, ఆరు గ్యారెంటీలను తప్పనిసరిగా అమలు చేస్తామన్నారు. ఆరు గ్యారంటీల అమలుతో రాష్ట్రంలోని పేద మధ్యతరగతి ప్రజలు బాగు పడటం బిఆర్ఎస్ కు ఇష్టం లేదా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించినట్టుగానే అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలను అమలు చేసి తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని చాటి చెప్పామన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం ముగిసిన గంట లోపునే అదే ప్రాంగణంలో రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించడానికి ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించి దిగ్విజయంగా కొనసాగిస్తున్నామని, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో కోట్ల మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని వివరించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని 10 లక్షల రూపాయలకు పెంచడం వల్ల పేద మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఎంతో లబ్ధి జరుగుతున్నదని వెల్లడించారు. అభయ హస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కోసం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి పారదర్శకంగా దరఖాస్తుల స్వీకరణ చేపడుతున్నట్లు చెప్పారు. నేటి నుంచి జనవరి 6 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ పెట్టి దరఖాస్తులను స్వీకరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. ప్రజలు ఎవరు ఇబ్బందిపడాల్సిన అవసరం లేదన్నారు. దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం రోజున ప్రజల దగ్గరకే వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రజాపాలన తెలంగాణలో మొదలైందన్నారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పీపుల్స్ మార్చ్ పేరిట తాను పాదయాత్ర చేసిన సమయంలో మహిళలు వారి సమస్యలు చెప్పుకున్నారని వివరించారు. “గతంలో కాంగ్రెస్ పంచిన భూములను బీఆర్ఎస్ ప్రభుత్వం లాక్కుందని చెప్పారు. అడిగినందుకు వేధించారని, ప్రశ్నిస్తే కేసులు పెట్టిన బిఆర్ఎస్ పాలన మాకొద్దు. ఇందిరమ్మ రాజ్యం కావాలని ప్రజలు అడిగిన విషయాన్ని సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వంలో ఉన్న రెవెన్యూ పోలీస్ వ్యవస్థలతో పాటు ప్రతి సంస్థ వ్యవస్థ నా కోసమే ఉందన్న భావన ప్రతి పౌరుడికి కలిగించే బాధ్యతగా ప్రజలు కోరుకున్న ఇందిరమ్మ రాజ్య పాలన ఉంటుందన్నారు. నాడు పాదయాత్రలో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్ కు వచ్చిన సందర్భంగా ఇండ్లు లేని పేద ప్రజలు తనను కలిశారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇల్లు నిర్మాణం చేసుకోవడానికి ఆర్థిక సాయం చేస్తామని ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం నేడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసుకునే లబ్ధిదారుడికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ సుల్తానియా, పంచాయతి రాజ్ కమిషనర్ హన్మంతరావు, కలెక్టర్ గౌతమ్ పొట్రు, రాచకొండ సి.పి జి. సుదీర్ బాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు 121 ప్రదేశాలలో

# ప్రజాపాలన..

(మొదటిపేజీ తరువాయి..)

ముగ్గువెంకటాపురం, లింగాల, తాళ్లూరు, కామేపల్లి మండలం రుక్కితండా, బస్తీనగర్, ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల, గూడూరుపాడు, కొణిజర్ల మండలం లక్ష్మీపురం, చిన్నమునగాల, కూసుమంచి మండలం ధర్మతండా, అజ్మీరాంతండా, గైగోళ్లపల్లి, మధిర మండలం తొండల గోపవరం, జాలిముడి, మాటూరు మధిర మున్సిపాలిటీ 14 వ వార్డు, ముదిగొండ మండలం వల్లాపురం, సువర్ణాపురం, నేలకొండపల్లి మండలం కోమట్లగూడెం, బుద్దారం, కొత్తకొత్తూరు, పెనుబల్లి మండలం గౌరారం, కుప్పెనకుంట్ల మందాలపాడు, రఘునాథపాలెం మండలం మల్లేపల్లి, దొనబండ, పడమటి తండా, సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో 12 వ డివిజన్, 3 వ డివిజన్, సత్తుపల్లి మండలం తాళ్లమడ, సింగరేణి మండలం గంగారాంతండా, చిన్నమండంపల్లి, రావోజితండా, తల్లాడ మండలం రంగంబంజర, కొత్తవెంకటగిరి, తిరుమలాయపాలెం మండలం మేకలతండా, అజ్మిరతండా, సోలీపురం, వేంసూరు మండలం జెవిల్‌పురం, ఎర్రగుంట, వైరా మండలం వల్లాపురం, లక్ష్మీపురం, వైరా మున్సిపాలిటీ 3 వ వార్డు, ఎర్రుపాలెం మండలం కాచవరం, రాజులదేవరప్పాడు, మధ్యాహ్నం షెడ్యూల్ లో 2.00 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు బోనకల్ మండలం రావల్లె, పెద్దబీరవల్లి, చింతకాని మండలం బొప్పారం, అనంతర సాగర్, ఏన్కూరు మండలం భగవన్‌నాయక్ తండా, మూలపోచారం, కల్లూరు మండలం నారాయణపురం, వైఎస్‌పురం, తాళ్లూరు, కామేపల్లి మండలం జాస్తిపల్లి, కెప్టెన్ బంజర, ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి, కస్నాతండా, కొణిజర్ల మండలం మేకలతండా, పెద్దమునగాల, కూసుమంచి మండలం కేశవాపురం, రాజుపేట బజార్, చౌటప్పలి, మధిర మండలం రొంపిమల్ల, దేశినేనిపాలెం, ఖాజీపురం, మధిర మున్సిపాలిటీ 16 వ వార్డు, ముదిగొండ మండలం పమ్మి, న్యూలక్ష్మీపురం, నేలకొండపల్లి మండలం అమ్మగూడెం, కట్టుకాచారం, పెనుబల్లి మండలం యాదాలబంజర, పాతకుప్పెనకుంట్ల, చౌడవంరం (కె.డబ్ల్యూ), రఘునాథపాలెం మండలం జికెబంజర, కొర్లబోడుతండా, దారేడు, సత్తుపల్లి మున్సిపాలిటీ 14 వార్డు, 4వ వార్డు, సత్తుపల్లి మండలం రేగళ్లపాడు, సింగరేణి మండలం గేటుకారేపల్లి, సీతారాం పురం, సూర్యాతండా, తల్లాడ మండలం మల్సూరు తండా, బాలపేట, తిరుమలాయపాలెం మండలం చంద్రుతండా, తిప్పారెడ్డిగూడెం, రాజారం, వేంసూరు మండలం కేజిమల్లేల, శంబుని గూడెం, వైరా మండలం ఖానాపురం, ముసలమడుగు, వైరా మున్సిపాలిటీ 4 వ వార్డు, ఎర్రుపాలెం మండలం బంజర, ములుగుమాడు, ఖమ్మం నగరాపాలక సంస్థ పరిధిలో ఉదయం 3 వ డివిజన్ బల్లెపల్లి ఎస్సీ కాలనీ, బల్లేపల్లి బీసి కాలనీ, 7 వ డివిజన్ టేకులపల్లి టుబిహెచ్‌కె, ఓల్డ్‌ఖానాపురం, టేకులపల్లి, శ్రీలక్ష్మీనగర్, 8వ డివిజన్ బాలపేట, టుబిహెచ్‌కె, వైఎస్ఆర్ కాలనీ, గోపాలపురం, ఎల్‌బినగర్, 1 వ డివిజన్ కైకొండాయిగూడెం, టిఎన్‌జిఓస్ కాలనీ, మధ్యాహ్నం 3 వ డివిజన్ బల్లెపల్లి ఎస్సీ కాలనీ, బల్లేపల్లి బీసి కాలనీ, 7 వ డివిజన్ టేకులపల్లి టుబిహెచ్‌కె, ఓల్డ్‌ఖానాపురం, టేకులపల్లి, శ్రీలక్ష్మీనగర్, 8వ డివిజన్ బాలపేట, టుబిహెచ్‌కె, వైఎస్ఆర్ కాలనీ, గోపాలపురం, ఎల్‌బినగర్, 1 వ డివిజన్ కైకొండాయిగూడెం ప్రాంతాలలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# భారతీయుల గొంతుక కాంగ్రెస్..

(మొదటిపేజీ తరువాయి..)

బ్రిటీష్ వారికి చేరతాయని భావించిన ఏ ఓ హ్యూమ్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి 1885లో ఐ ఎన్ సీ ని స్థాపించారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ గుర్తు చేశారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో పార్టీ శ్రేణులతో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఐ ఎన్ సీ కి ముందు దీనిని ఇండియన్ నేషన్ యూనియన్ గా ఉండేదని తెలిపారు. భారత జాతీయ కాంగ్రెస్ ముందున్న సంస్థలన్నీ ఏదో ఒక ప్రయోజనం కోసం ఏర్పడినవే అని అవన్నీ ఏదో ఒక ప్రాంతానికి పరిమితమై స్థానిక సంస్థల పట్ల దృష్టి సారించాయి యని తెలియజేసారు. అయితే జాతీయ స్థాయిలో ప్రజాస్వామ్యాన్ని ప్రతిబింబించే సంస్థను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను కొందరు జాతీయ నాయకులు గుర్తించి దీంతో దూరదృష్టి కలిగిన రాజకీయవేత్తలు దేశవ్యాప్త సంస్థను ఏర్పాటు చేయాలని భావించారనీ గుర్తు చేశారు. అలా ఏర్పాటు చేయబడిన భారత జాతీయ కాంగ్రెస్ నేటికీ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు మనుషుల మధ్య ప్రేమానురాగాలను పంచేందుకు శత విధాల ప్రయత్నిస్తుందని తెలిపారు. నాడు ఇందిరాగాంధీ సారథ్యంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు గరీబి హఠావో నినాదం ఇస్తే నేడు రాహుల్ గాంధీ సోనియా గాంధీ సారథ్యంలో ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు కాంగ్రెస్ కంకణం కట్టుకుందని తెలిపారు. ఆల్ ఇండియా కాంగ్రెస్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సూచనలను పాటిస్తూ కాంగ్రెస్ లక్ష్యాన్ని చేరేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఐఎన్ టీయూసీ అధ్యక్షులు కొత్తా సీతారాములు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు, వడ్డెబోయిన నరసింహారావు, రామ్మూర్తి నాయక్, సాధు రమేష్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ నాయకులు రబ్బానీ, జిల్లా మైనారిటీ, కిసాన్ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు చోటా బాబా,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, బోజెడ్ల సతీష్, కార్పోరేటర్లు లకావత్ సైదులు నాయక్, దుద్దుకూరి వేంకటేశ్వర్లు, మలీదు వేంకటేశ్వర్లు, వైరా ఎల్ డీఎం కో ఆర్డినేటర్ మద్దినేని రమేశ్,నగర కాంగ్రెస్ నాయకులు మందడపు మనోహర్, నాగుల్ మీరా, పాకాలపాటి శేషగిరి, కూల్ హోమ్ ప్రసాద్, గజ్జెల్లి వెంకన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి యుగంధర్ అన్న

(మొదటిపేజీ తరువాయి..)

ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్ 30 డివిజన్ ప్రాంతంలో పర్యటిస్తున్న సందర్భంగా స్థానికులు ఆ ప్రాంతానికి తీసుకువెళ్లి చూపించగా తక్షణమే స్పందించి. ఖమ్మం కార్పోరేషన్ అధికారులతో మాట్లాడి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయాలని అధికారులకు ఆదేశించారు. దాంతో గురువారం జెసిబిలను పెట్టి ఆ ప్రాంతంలో పచ్చిగా పెరిగిన చెట్లను తోపాటు చెత్తను తొలగించి శుభ్రపరిచినారు. దాంతో స్థానికులు గత మూడు నాలుగు ఏళ్లుగా ఎన్నోసార్లు గత అధికార పార్టీ నాయకులకు అధికారులకు ఎన్నోసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోలేదని వారు. మేము పిలవగానే వచ్చి మా సమస్యలను తెలుసుకుని అప్పటికప్పుడే సమస్యను పరిష్కరించిన డాక్టర్ తుమ్మల యుగంధర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



## ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారంటీల
# దరఖాస్తులు



(మొదటి పేజీ తరువాయి..)

పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజాపాలనలో భాగంగా 6 గ్యారంటీలను అమలు చేసేందుకు ఈ నెల 28 నుండి వచ్చే నెల 6 వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. గురువారం జిల్లాలో 104 గ్రామపంచాయితీల్లో, 18 వార్డులలో గ్రామ సభల ద్వారా 25,531 దరఖాస్తులను స్వీకరించామన్నారు. గ్రామ సభల రోజు దరఖాస్తులు సమర్పించని వారు ఆందోళన చెందకుండా తరువాత రోజుల్లో కూడా ఆయా గ్రామ పంచాయితీల్లో, వార్డుల్లో సిబ్బంది అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. రైతు భరోసాకు రైతులంతా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ క్రమంలో రైతు, కౌలు రైతు స్వంత భూమితో పాటు ఇతర భూములు కౌలు తీసకున్న వారు రెండు ఆప్షన్‌లలో టిక్ చేయాలన్నారు. రేషన్ కార్డులకు సంబంధించి కొత్త రేషన్ కార్డు దరఖాస్తుదారులు కుటుంబ సభ్యులకు సంబంధించిన యజమాని కార్డునెంబరు నమోదు చేయాలన్నారు. ఎవరికైనా దరఖాస్తు ఫారం అందని పక్షంలో ప్రభుత్వ వెబ్‌సైట్, ఇతర సామాజిక మాధ్యమాల్లో సైతం అందుబాటులో ఉంటుందని ప్రింటు తీసుకొని దరఖాస్తును పూర్తిగా చదివి పూరించి సమర్పించాలన్నారు. ఇతర ధృవపత్రాల అవశ్యకత ఉండదని రేషన్ కార్డు, ప్రస్తుతం ఉన్న ఆధార్‌కార్డు జీరాక్స్ ప్రతులను దరఖాస్తుతో జతపర్చాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జెడ్పి సిఇఓ అప్పారావు, డిపిఓ హరికిషన్ పాల్గొన్నారు.

## మధిరలో ఘనంగా కాంగ్రెస్
# ఆవిర్భవ దినోత్సవం కార్యక్రమం

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి



కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేసి స్వీట్స్ పంచిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ త్యాగాలకు పోరాటాలకు కాంగ్రెస్ పార్టీ ద్వారానే ఈ భారతదేశానికి స్వాతంత్రం వచ్చినది తెలంగాణ రాష్ట్ర ఏర్పడింది కూడా కాంగ్రెస్ పార్టీ ద్వారానే. అలాగే ఇచ్చిన తెలంగాణ అభివృద్ధి కోసం 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తూ నేటి నుండి ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ దరఖాస్తుల స్వీకరించి,ప్రతి కుటుంబానికి అండగా ఉంటుందన్నారు, లబ్ధిదారుల నుంచి వచ్చే ఇందిరమ్మ ఇల్లు, పించను, రేషన్ కార్డు,రైతు భరోసా, చేయూత పథకాలకు అర్హులైన ప్రతి ఒకరు దరఖాస్తులు చేసుకున్నేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముందుండి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య మండల ఐఎన్టియుసి అధ్యక్షుడు కోరంపల్లి చంటి సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పాటిబండ్ల సత్యంబాబు, నిడమనూరు వంశీకృష్ణ, జింకల కోటేశ్వరరావు పట్టణ ఐఎన్టియూసి అధ్యక్షుడు షేక్ బాజీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్ర ఉద్దండయ్యా డివిజన్ కమిటీ అధ్యక్షులు సామినేని రామనాథం, బొల్లెద్దు రాజేంద్ర, మైలవరపు చక్రి, మోదుగు బాబు, ఆదిమూలం శ్రీనివాసరావు కాంగ్రె పార్టీ మహిళ నాయకులు బాహాటం వనజ, మైలవరపు శ్రీ లక్ష్మీ కాంగ్రెస్ నాయకులు యన్నం కోటేశ్వరరావు, పగిడిపల్లి డేవిడ్, కోట డేవిడ్, సూర్యదేవర కోటేశ్వరరావు, శ్రీపాలశెట్టి వెంకటేశ్వరరావు, గౌసుద్దీన్, నూర్ మొహమ్మద్, బాహాటం శ్రీనివాసరాజు, గడ్డం శ్రీకాంత్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల అభయహస్తంతో పాటు
## రేషన్ కార్డు దరఖాస్తులు ముందుగా అందించాలి

- విధివిధానాలు స్పష్టంగా ప్రకటించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు

వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి




ఆరు గ్యారంటీల అభయహస్తం తోపాటు రేషన్ కార్డు ధరఖాస్తులు ఇంటి ఇంటికి ముందు గా ప్రభుత్వం అవసరమైన మేరకు అందించాలని, విధివిధానాలు స్పష్టం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ డిమాండ్ చేశారు. గురువారం వైరా మున్సిపాలిటీ పరిధిలో ఒకటవ వార్డు లో జరిగిన ప్రజా కార్యక్రమం ను సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా బొంతు రాంబాబు, సుంకర సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అభయహస్తం విధివిధానాలు స్పష్టం చేయకుండా దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమం చేయడం వల్ల గందరగోళం నెలకొంది అని అన్నారు, ఆరు గ్యారంటీల అభయహస్తం దరఖాస్తులు తోపాటు రేషన్ కార్డు ధరఖాస్తులు ప్రభుత్వం ముందుగా ప్రజలకు అందించాలని కోరారు, ముఖ్యమంత్రి ప్రకటన, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రకటించిన అంశాలు మధ్య తేడా ఉంది అని ఒకరు రైతు భరోసా కి కూడా దరఖాస్తు చేయాలంటే మంత్రి అవసరం లేదు అంటూ ప్రకటనలు తో ప్రజలు గందరగోళం అవుతున్నారని అన్నారు, ఆధార్ కార్డు తెలంగాణ ఉండాలనే ప్రచారం తో మీ సేవ కేంద్రాల వద్ద వేలాది మంది ప్రజలు తెల్లవారుజామున సమయం నుండి పడిగాపులు పడుతున్నారు అని అన్నారు, గ్యాసు కనెక్షన్ పురుషులు పేరు ఉంటే మహిళలు పేరు మార్చుకొనే దుకు ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు అందుకే ప్రభుత్వం ఆరు గ్యారంటీల అభయహస్తం విధివిధానాలు బహిరంగ పరచాలని డిమాండ్ చేశారు , మున్సిపాలిటీ పరిధిలో ఒకటవ వార్డు లో అధికారులు ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాటు చేశారు స్థానిక అధికారులు కృషి అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నూకల వెంకటేశ్వరరావు, బైరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## గోబ్రియ నాయక్ మృతికి దయాకర్ రెడ్డి సంతాపం

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ ప్రతినిధి

మండలంలోని కస్నా తండా కి చెందిన తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా రామ్మూర్తి తండ్రి అజ్మీరా గోబ్రియ నాయక్ అనారోగ్యంతో అకాల మరణం పొందారు. ఈ సందర్భంగా కస్నా తండాలోని ఆయన మృతదేహాన్ని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గోబ్రియ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ని ప్రార్థించారు. దయాకర్ రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు కళ్ళెం వెంకట రెడ్డి తదితరులున్నారు.



## విష్ణు చికెన్ సెంటర్ ప్రారంభించిన వైరా ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు

కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి

కొనిజర్ల మండలం బస్వాపురం క్రాస్ రోడ్ సెంటర్ నందు ప్రొప్రైటర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన విష్ణు చికెన్ సెంటర్ షాపును ప్రారంభించిన వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో వైరా పట్టణ గౌడ సంఘ అధ్యక్షులు బాలబోయిన నరసింహారావు, నల్లమోతు లక్ష్మయ్య, పెరిక రామారావు, కోయిన్ని రామారావు, పెనుగొండ సాయి వంశీ, శ్రీను, తిరుపతిరావు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కొంపెల్లి కనకయ్యకు నివాళి..

కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి

కొనిజర్ల మండలం లింగగూడెం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంపెల్లి కనకయ్య పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దిని ఆదినారాయణ, పాలకుర్తి వీరయ్య, నల్లమోతు లక్ష్మయ్య, తూమ్ బాబు, చల్లా బసవయ్య, పెనుగొండ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గార్ల, కెరటం న్యూస్ ప్రతినిధి




సర్వ మత సామరస్యం శాంతి సామరస్యలతో దేశానికి ఒక దిశ నిర్దేశం చేసిన పార్టీ కాంగ్రెస్ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, జడ్పిటిసి ఝాన్సీ లక్ష్మి జిల్లా నాయకులు, గుండా వెంకట్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు పార్టీ జెండాను ఆవిష్కరించారు అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ దేశం కోసం పుట్టిన పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి 139 ఏళ్ల చరిత్ర ఉందన్నారు. స్వాతంత్రం కోసం పోరాటం చేసిన కాంగ్రెస్ పార్టీ అంతకు ముందే దేశం కోసం ఎంతో శ్రమించిందన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమానులకు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. 1885 డిసెంబర్ 8న బొంబాయిలో 72 మంది తో ఏర్పడ్డ జాతీయ కాంగ్రెస్ పార్టీ నేడు దేశంలోని 140 కోట్ల ప్రజల హృదయాలను గెలుచుకుందన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రజల్లో జాతీయ భావాన్ని రేకెత్తించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన పార్టీ కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు.

దేశంలో ప్రజలను ఐక్యం చేసి బ్రిటిష్ వారి నుంచి దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో కీలకపాత్ర వహించింది కాంగ్రెస్ అని అన్నారు. ఎంతో మంది స్వతంత్ర పోరాటంలో భాగస్వాములు అయ్యి కుటుంబాలను, ఆస్తులను త్యాగం చేసి ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో దేశంలో ప్రజలు తీవ్రమైన పేదరికంలో ఉన్నారని తెలిపారు. ఒకవైపు ప్రజలు కనీస అవసరాలు తీర్చడం, మరోవైపు దేశాన్ని పటిష్టం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేసిన సేవలు ప్రజలు మరవలేరన్నారు. 50 ఏళ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ప్రపంచంలో ఒక బలమైన ఆర్థిక పరిపుష్టి గల దేశంగా తీర్చిదిద్దిందని చెప్పుకొచ్చారు. గాంధీ, నెహ్రూల కలయిక ఈ దేశానికి ఎంతో మేలు చేసిందన్నారు. వేలాది మంది త్యాగం, వారి జైలు జీవితం వారి నిస్వార్థ సేవతోనే నేడు మనం స్వతంత్ర దేశంలో అన్ని హక్కులను అనుభవిస్తూ జీవిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ 139 ఏళ్లుగా ఈ దేశంలో ఒక పటిష్టమైన పార్టీగా నెలదొక్కుకుందంటే ఆ పార్టీ మూల సిద్ధాంతాలు.. పార్టీలోని నాయకులు కారణమన్నారు.

సోనియమ్మ, పీవీ, మన్మోహన్, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లాంటి వాళ్ళు దేశం కోసం నిరంతరం శ్రమించారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను తీర్చినా అది కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యం అయ్యిందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఫలితంగా అధికారంలోకి వచ్చామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని విజయ తీరాలకు తీసుకెళ్లి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని కోరారు. రాహుల్ గాంధీ త్వరలో చేపట్టే యాత్రను విజయవంతంగా చేపట్టాలని, ప్రతి కార్యకర్త తమ వంతు సహకారం అందించాలని దనియాకుల రామారావు వినతి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాపనపల్లి సుందర్, హతిరాం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, ఎస్కే యాకూబ్ పాషా, మండ రాముగౌడ్, పాలేరు వెంకటేశ్వర్లు, గులగట్టు బాబు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ఎనముల గంగ, హరి కోలా కుమార్ గౌడ్, వీరస్వామి, గుడిచుట్టు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## 52వ డివిజన్‌లో పలు సమస్యలు

### - వెంటనే స్పందించిన తుమ్మల యుగంధర్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి



డిసెంబర్ 26 ఖమ్మం నగరం 52వ డివిజన్ సరిత క్లినిక్ గుట్ట మీద ప్రజలు సమస్యల గురించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆర్.పిఐ రిపబ్లిక్ పార్టీ తెలంగాణ స్టేట్ సెక్రటరీ కొప్పుల రామారావు ఆధ్వర్యంలో తుమ్మల యుగంధర్ ను ఆహ్వానించడం జరిగింది విషయం సమస్యల గురించి వివరించారు తుమ్మల యుగంధర్ స్పందించి అన్నీ దగ్గరుండి మీగుట్టకి చేసే బాధ్యత నాది అని తుమ్మల యుగంధర్ హామీ ఇచ్చారు వాటర్ లైను ఇంటింటికి వాటర్ లైన్ వేపిస్తానని చెప్పారు కరెంటు స్తంభాలు స్ట్రీట్ లైట్లు, రోడ్డుసమస్య కాలువలు మాల సంఘానికి ఒక ఫంక్షన్ కావాలి మాల కులానికి స్మశాన వాటిక కాంగ్రెస్ అధికార పరంగా స్థలం మాకు ఏర్పాటు చెయ్యగలరని తుమ్మల యుగేందర్ సమస్యల విన్న తరువాత మెయిన్ సమస్య ఏంటి అని అడిగారు నీటి సమస్య కరెంటు స్తంభాలు స్ట్రీట్ లైట్లు మాకు ఇబ్బంది అవుతుంది అంటే సోలార్ లైట్ తుమ్మల యుగేందర్ గుట్టమీద లైట్లు ఫిట్ చేయించారు ఈ కార్యక్రమంలో సరిత క్లినిక్ గుట్ట మీద ప్రజలు తుమ్మల యుగంధర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

మధిర మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డ్ ఇల్లేందులపాడు నందు ప్రజా పాలన కార్యక్రమమును ప్రారంభించిన మధిర మున్సిపల్ చైర్పర్సన్ మొండితోక లత ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, చేయూత ఐదు గ్యారెంటీ పథకాలకి సంబంధించి అర్హులైన పేదల నుండి ఒకే దరఖాస్తు ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది, కావున 4వ వార్డు ప్రజలు ఈ కార్యక్రమమును సద్వినియోగం చేసుకోగలరని తెలియజేస్తు న్నాము. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ రమాదేవి, మేనేజర్ రవీందర్, టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్,వార్డ్ ఆఫీసర్స్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నవ దంపతులను ఆశీర్వదించిన మల్లు నందిని

వరంగల్ టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి:

వరంగల్ పట్టణంలోని కొడెం కన్వెన్షన్ హల్ నందు మధిర పట్టణానికి చెందిన పుర ప్రముఖులు గడ్డం శ్రీనివాస్ రావు, అనిత దంపతుల కుమారుడు గడ్డం ధర్మతేజ, మమతల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక %ు% విద్యుత్ శాఖల మంత్రివర్యులైన మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఖమ్మం పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శ్రీమతి మల్లు నందినివిక్రమార్క గారు వారి కుమారుడు మల్లు సూర్య విక్రమాదిత్య వారితో పాటు కాంగ్రెస్ నాయకులు చెరుకూరి నాగార్జున, కర్లపూడి వాసు మధిర మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాలరాజు, అయిలూరి రంగారెడ్డి, వీరాపురం రామలక్ష్మణ్ రావు, రాహుల్,నాగ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా పరికరాలు పంపిణీ

కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దగోపతి విద్యార్థినీ, విద్యార్థులకు యాసా కృష్ణకుమారి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం యసా లక్ష్మీనరసయ్య (డాబా )శాంతమ్మ జ్ఞాపకార్థము సుమారు రూ. 4 వేల రూపాయలు విలువచేసే గేమ్స్ మెటీరియల్ వాలీబాల్సును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.మార్కుకి అందజేసినారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే మార్క్ మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులకు ఆడుకోవటానికి ఆటల పరికరాలు వాలీబాల్సు ఇచ్చినందుకు వారు చూపిన దాతృత్వం వెలకట్టలేనిదని ఈ విధంగా క్రీడాకారులకు, విద్యార్థులనకు సహాయ సహకారాలు అందజేసినందుకు వారికి ప్రత్యేకంగా అభినందన తెలియజేసినారు. అదే విధంగా పాఠశాల ఉపాధ్యాయుడు షేక్.రంజాన్ మాట్లాడుతూ యాస కృష్ణ కుమారి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అనేక పాఠశాలలో వారు సహాయ సహకారాలు అందిస్తున్నారని మంచి సేవా దృక్పదం ఉన్నవారని వారు మా పాఠశాల విద్యార్థులకు క్రీడా పరికరాలు వాలీబాల్సు అందజేసినందుకు వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు జి డి ఎస్ వి రమణ, కె వెంకటేశ్వరరావు, యస్ అంజనా దేవి, యన్.ధనలక్ష్మి, షేక్ మైబు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేసినారు.



## పెద్దగోపతి హైస్కూల్‌లో క్రీడా పోటీలు

కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దగోపతిలో పాఠశాల స్థాయి ఆటల పోటీలు బాలబాలికలకు ఈరోజు నిర్వహించడమైనది ఈ పోటీల సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.మార్క్ మాట్లాడుతూ ఎదిగే పిల్లలకు క్రీడలు అవసరమని, చదువుతోపాటు క్రీడలు కూడా ఉండాలని విద్యార్థులు యొక్క శారీరక సామర్థ్యాన్ని పెంచుకో వాలంటే ఆటల పోటీలలు తప్పనిసరిగా ఆడాలని, అందరూ కూడా ప్రతి విద్యార్థి కూడా ఏదో ఒక ఆటలో పాల్గొని వారి యొక్క సామర్థ్యాన్ని పెంచుకోవాలని దాంతోపాటు ఆటలు ఆడటం వల్ల శారీరిక సామర్థ్య పెంపొందించడానికి అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు అలాగే పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీ షేక్ రంజాన్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు క్రీడలు తప్పనిసరని, క్రీడలు అనేవి మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని క్రీడలు శారీరక సామర్థ్యతో పాటు ఐక్యతను క్రీడలు పెంచుతాయని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు అలాగే కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఎస్ అంజనాదేవి, జి డి ఎస్ వి రమణ, కె వెంకటేశ్వర్లు, జె రవి, యన్ ధనలక్ష్మి, షేక్ మైబు తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని గురువారం పాఠశాల స్థాయి ఆటల పోటీలు విజయవంతం చేసినారు.

**నేడు కబడ్డీ, ఖఖో తదితర క్రీడలు..:** వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రీడాంశాలలో శుక్రవారం సీనియర్, జూనియర్ బాలబాలికలకు క్రీడా పోటీలు నిర్వహించినైనది, మరో రెండు రోజులు టెన్ని కాయిట్, మ్యూజికల్ చైర్స్, స్కిప్పింగ్, టగ్ ఆఫ్ వార్ తదితర క్రీడా అంశాలలో క్రీడలు నిర్వహిస్తామని వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు.

## గార్ల ఎస్ఐగా ఎన్.జీనాత్

### - ఎస్ఐ వెంకన్న బదిలీ

గార్ల, కెరటం న్యూస్ ప్రతినిధి:



జనరల్ బదిలీలలో భాగంగా గార్ల మండల ఎస్ఐగా మరిపెడబంగ్లాలో ఎస్ఐ-1గా విధులు నిర్వహిస్తున్న ఎన్.జీ నాత్ ను నియమిస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేయగా బుధవారం గార్ల పోలీస్ స్టేషన్ లో భాద్యతలు చెపట్టారు. గార్ల ఎస్ఐగా విధులు నిర్వహించిన బానోత్ వెంకన్నను మహబూ బాబాద్ ఎస్పీ హెడ్ క్వాటర్ కు బదిలీ చేశారు.